మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 4 ఫిబ్రవరి 2025 పేజీలు 8

## కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ..

# కాంగ్రెస్ పార్టీ ధర్నా

- బి.జె.పి. మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్
- రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ సోమవారం టిపిసిసి ఇచ్చిన పిలుపుమేరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ని అంబేద్కర్ విగ్రహం వద్ద డి సి సి అధ్యక్షుడు, అచ్చంపేట ఎం ఎల్ ఏ చిక్కుడు వంశీకృష్ణ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర రెడ్డి, ఎం.ఎల్.ఏ రాజేష్ రెడ్డి, పాల్గొని ప్రసంగించారు మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నికి పూర్తి స్థాయిలో అన్యాయం జరిగిందని ఇది కార్పొరేట్ లకు అనుగుణంగా వుందన్నారు ఈ బడ్జెట్ కేటాయింపులు ఎన్డీయే పాలిత రాష్ట్రాల కే ఎక్కువగా జరిగాయన్నారు తెలంగాణా విభజన హామీలు ఏవి పూర్తిగా కాలేదన్నారు.



2లో

# గోవర్ధన్ ముదిరాజ్ ఆశయాలు కొనసాగించాలి : ఎమ్మెల్యే



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** గోవర్ధన్‌ముదిరాజ్ ఆశయాలు కొనసాగించాలి అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కీర్తిశేషులు గోవర్ధన్ ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా సోమవారం వారి కుమారులు సంజీవ్ ముదిరాజ్ ఫాంహౌస్‌లో గోవర్ధన్ స్మృతి వనం ఏర్పాటు చేసి అందులో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.హన్మంతరావుతో కలిసి ఎమ్మెల్యే విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులు చాలా ఉన్నతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని, ఈ ప్రదేశం ఒక మంచి పిక్నిక్ స్పాట్‌గా అభివృద్ధి అవుతుందన్నారు. గోవర్ధన్ మన మధ్యన లేకపోయినా వారి జ్ఞాపకాలను చిరస్థాయిగా ఉండేటట్టుగా ఒక మంచి ఆలోచన చేసి వారి విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేసుకొని వారి తండ్రిని గౌరవించుకోవడం అభినందనీయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగులు నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధిమేజర్ న్యూస్ :** నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం వీడియో కాన్ఫ రెన్స్ హల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్ర మం పై సమీక్షనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు ప్రభు త్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో ఒకటి నుండి 19 సంవత్సరాలు వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా జిల్లాలోని వివిధ శాఖల అధి కారులందరూ చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సంద ర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని 1,57,650 మంది పిల్లలందరికీ ఆల్బెండజోళ్ళు మాత్రలు వేసుకునేలా ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఒకటి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్రమే రెండు చెంచాల మధ్య పొడి చేసి శుభ్రమైన నీతితో కలిపి త్రాగించాలని చెప్పారు. రెండు నుండి మూడు సంవత్సరాల పిల్ల లకు మాత్రలు రెండు చెం చాలు మధ్య తాగిం చాలని తెలిపారు. మూడు నుండి 19 సంవత్సరాల వారికి మాత్రను చప్పరించి నమిలి మింగాలని తెలిపారు. ఈ మాత్రల వల్ల ఎలాంటి దుష్ప్రభావం జర గదని పిల్లలు వ్యక్తిగత పరి శుభ్రత శుభ్రంగా చేతులు కడుక్కోవాలని గోళ్లను తీసు కోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ శైలజ డాక్టర్ జై చంద్రమోహన్ డాక్టర్ రాఘవేందర్ మల్లికార్జున్ ఐఎంఏ ప్రెసిడెంట్ గోవింద రాజు, అంజయ్య, జయ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి సందర్భంగా భక్తులకు

# నిజరూప దర్శనమిచ్చిన అమ్మవారు

- జోగులాంబ అమ్మవారి ఆలయానికి పోటెత్తిన భక్తజనం
- జోగులాంబ అమ్మవారి నామస్మరణంతో మారుమోగిన పురవీధులు
- కలశాలతో అమ్మవారికి అభిషేకాలు



**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** దేశంలోనే ఐదవ శక్తిపీఠం తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠమైన అలంపూర్ లోని జోగులాంబ ,బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో జోగులాంబ దేవి వార్షిక బ్రహ్మోత్సవాలు గత నెల 30వ తేదీ నుండి ఘనంగా జరుగుతున్నాయి. రజాకర్ల హయాంలో హిందూ దేవాలయాలు విధ్వంసానికి గురి అవుతున్నడంతో జోగులాంబ అమ్మవారి విగ్రహాన్ని బాలబ్రహ్మేశ్వర స్వామి గుడిలో ఉంచి భద్రపరిచారు. తర్వాత 2005 సంవత్సరంలో జోగులాంబ అమ్మవారి నూతన గుడి నిర్మించి వసంత పంచమి రోజున పునర్ ప్రతిష్టించారు. అప్పుడే నుండి ప్రతి సంవత్సరం వసంత రోజున అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ చివరి రోజు వసంత పంచమి రోజున జోగులాంబ అమ్మవారి కి కుంకుమ పసుపు గంధం మొదలగు దవ్యాలతో అభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు ఇతర ప్రాంత ప్రజలు జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి సేవా సమితిగా ఏర్పడి ఈ ఉత్సవాలను అలంపూర్ పట్టణంలో జాతరగా నిర్వహించి గ్రామంలో ప్రతి ఇంటి నుంచి అమ్మవారి అభిషేకానికి కలశాలతో

మిగతా 2లో





## కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ధర్నా

(మొదటి పేజీ తరువాయి)



ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల పై కేంద్రం పక్షపాత దోరణి ప్రదర్శిస్తుందన్నారు పోలవరం,అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్ కు నిధులు ఇచ్చిన కేంద్రం తెలంగాణ కు ఒక్క ప్రాజెక్టు కు కూడా నిధులు ఇవ్వలేదు సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటు మోది ఇచ్చేస్లోగన్ లకు ఆచరణ కు సంబంధం లేదన్నారు తెలంగాణా నుండి కేంద్రం లో ఇద్దరు వున్నా రాష్ట్రానికి అన్యాయమే జరిగిందని ఆయన అన్నారు. ఎం.ఎల్.ఏ . కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రానికి రాష్ట్రం చెల్లించే పన్ను లో 40% నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పై సవతి తల్లి ప్రేమ చూపిస్తూందని ఇంతకన్నా దౌర్భగ్యం వేరొకటి లేదన్నారు బడ్జెట్ పై రాష్ట్ర ప్రజలకు బిజెపి నాయకులు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రందాలయ చైర్మన్ రాజేందర్'బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ నాయకుడు హబీబ్ ,నాయకులు కోటయ్య కృష్ణారెడ్డి ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ స్కూల్ లో వసంత పంచమి వేడుకలు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పునర్వాస నక్షత్రం వసంత పంచమి సందర్భంగా శ్రీ లక్ష్మి కాన్సెప్ట్ స్కూల్ ఆధ్వర్యంలో 30 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం పండిత బ్రాహ్మణులచే నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు నేడు సరస్వతీదేవి ఆరాధన చేయడం మంచిదని, అక్షరాభ్యాసం నాడు దేవతలను పూజించి, విద్యార్థుల చేత అక్షరాలు దిద్దించటం, పలక, బలపం పట్టి శాస్త్రోత్తకంగా చేపడితే చదువుల తల్లి కరుణ కటాక్షాలతో చదువుల్లో ఉన్నత స్థాయికి చేరుకుంటారని ప్రగాఢ విశ్వాసం మొదటగా వినాయక స్వామిని పూజించి ,విద్యల దేవత అయిన సరస్వతి దేవిని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి,ఈ అక్షరాభ్యాస కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థులతో తొలి అక్షరాలను బియ్యం పై రాయించే ఆచారం ఉంది. విద్యాబుద్ధులతో పాటు ఎల్లప్పుడు ధన ధాన్యాలు సమృద్ధిగా చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటూ విద్యార్థినుల తల్లిదండ్రులు సరస్వతి దేవిని పూజిస్తారు. పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి, హెచ్.ఎం. విజయ్ కుమార్, పాఠశాల సిబ్బంది విద్యార్థి విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెద్దమందడిలో డ్రైనేజీలను శుభ్రం చేయించిన తాసిల్దార్



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దమందడి గ్రామంలో తాసిల్దార్ మురుగు కాలువలను శుభ్రం చేయించారు. గత కొన్నిరోజులుగా డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తాచెదారని తొలగించకపోవడంతో సరిగా మురుగునీరు డ్రైనేజీల్లో వెళ్లకుండా దుర్వాసన వెదజల్లుతున్నదని దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అలాగే విధి దీపాలు వెలగక పోవడం వల్ల చీకటిలో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గత రెండు రోజుల క్రితం గ్రామ మాజీ సర్పంచ్ వెంకటస్వామి. గ్రామ యువకుడు తన్వీర్ అహ్మద్‌లతో కలిసి గ్రామస్తులు తాసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు అందుకు స్పందించిన గ్రామ స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న తాసిల్దార్ సోమవారం గ్రామంలో డ్రైనేజీల్లో పెరుకు పోయిన చెత్తను పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తాసిల్దార్ కృతజ్ఞతలు తెలిపారు.

## భారతదేశం ఒక కర్మభూమి.. ఎవరి (మోది) కర్మ భూమి కాదు : కుంభం శివకుమార్ రెడ్డి



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** అనాదిగా ప్రపంచానికి ఒక మార్గం చూపిన దేశం మనది ఈ పవిత్ర భారతంలో 565 చిన్నచిన్న సామ్రాజ్యాలు, సంస్థానాల రాష్ట్రాలుగా విరసిల్లిన దేశం అన్నారు. అటువంటి భారతావనికి స్వతంత్రం వచ్చింది 1947 ఆగస్టు 15 అయితే... ప్రపంచంలోనే ప్రపంచ చరిత్రలోనే సుదీర్ఘ పోరాటం చేసిన చరిత్ర తెలంగాణ గడ్డ కుందని మొదట రైతు సాయుధ పోరాటంతో మలిదశ 1969 సంవత్సరంలో ఆఖరుదశ 2000 సంవత్సరంలో సకుల జనులతో యుద్ధం చేసిన ఈ తెలంగాణ గడ్డకు ఎవరి దయాదాక్ష నాలు అవసరం లేదని దేశంలోనే స్వతాగా తమకు తాము పన్నులు చెల్లించే తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూయిస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు ఈ ధర్నా వేదిక ద్వారా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మన రాష్ట్రానికి వచ్చే నిధులకు భిక్షాందేహి అంటూ అడగాల్సిన ఆవశ్యం అవసరం కాదది మన హక్కుగా అవసరమనుకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లి సాధించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చినటువంటి మండల నాయకుల అధ్యక్షులు జిల్లా నాయకులు మాట్లాడడం జరిగింది ఇట్టి సందర్భంగా డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్ సంయుక్తంగా మాట్లాడుతూ ప్రతిపక్షాల పార్టీలను నిర్వీర్యం చేసి ,వ్యవస్థలను దాసోహం చేసుకొని, ప్రభుత్వ సంస్థలను అమ్మేసుకు నేనెందుకు రుచి మరిగిన మోడీ వ్యవహారం ఎలా ఉంది అంటే అగ్ని ప్రమాదం జరుగుతుండగా చూసి కూడా ప్రక్కన బావిని తవ్వండి- తన్నుక సావండి అనే రకమని ఆరోపించారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్ కోస్గి మండల అధ్యక్షుడు రఘు వర్ధన్ రెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రసన్న రెడ్డి మార్కెట్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ కోనంగేరి హనుమంతు సరాఫ్ నాగరాజు తాజా మాజీ కౌన్సిలర్లు సలీం మహేష్ మరియు నలుమూలనొట్టి వచ్చినటువంటి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధాని మోదీ దిష్టిబొమ్మను కూడా దగ్ధం చేయడం జరిగింది.

# పాత బస్టాండ్ రీ ఓపెన్ త్వరగా చేయాలి

### - మా పోరాట ఫలితంగా వచ్చిన నిధులను ఉపయోగించి ప్రజలకు అందుబాటులోకి తేవాలి

### - అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సోమవారం రోజు వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ ని కలిసిన అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు వారితో మాట్లాడుతూ పాత బస్టాండు రీ ఓపెన్ చేయడానికి తొమ్మిది లక్షల 60000 రూపాయలు వచ్చి చాలా కాలం అవుతుంది కానీ పనులు ముందుకు సాగడం లేదని, మీరు స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి త్వరగా చేస్తానని చెప్పారు మరి ఎందుకు ఆలస్యం అవుతుంది అని ప్రశ్నించిన ఐక్యవేదిక నాయకులు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతు మూడు సంవత్సరాలుగా పోరాడి సాధించిన పాత బస్టాండ రీ ఓపెన్ కొత్తగా వచ్చిన అధికారులకు అర్థం కాక కొందరి ఒత్తిడితో వేరే వేరే ప్లాన్లు వేస్తున్నారని, కానీ రాజా రామేశ్వరావు అది పాత బస్టాండ్ కొరకే లీజుకి ఇచ్చారని దాన్ని మార్చడానికి వీలు లేదని డిఎంకి, మరియు ఆర్ఎంకి తెలియజేశారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నందున తొందరగా పనులు పూర్తి చేయాలని ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిఎం ద్వారా ఆర్ఎంని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్‌తో పాటు టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగొల్ల శంకర్, గిరిజన విద్యార్థి రాష్ట్ర నాయకులు శివ నాయక్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, బీసీ సంఘం నాయకులు యాదయ్య, నాయకులు బొడ్డుపల్లి సతీష్, గోవిందు, యాదగిరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం - ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి




**పాలమూరు మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతూ తీవ్ర అన్యాయం చేసిందని మహబూబ్నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి పీసీసీ ఉపాధ్యక్షులు మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల కొత్వాల్ విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ పట్ల వివక్షకు నిరసనగా సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.టిపిసిసి అధ్యక్షులు శ్మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ భారీ ధర్నాను చేపట్టారు.ఈ సందర్భంగా బడ్జెట్లో తెలంగాణ పట్ల చూపిన వివక్షను తీవ్రంగా ఖండించారు. బిజెపి ప్రభుత్వం డౌన్డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినదించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధంగా సంక్షేమ ప్రభుత్వాలుగా ఏర్పడతాయన్నారు.బిజెపి ప్రభుత్వం వివక్షపూరిత విధానాలనీ అనుసరిస్తుందని గతంలోను రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసింది అన్నారు. బడ్జెట్ లో జరుగుతున్న వివక్షతపై స్థానిక ఎంపీ, వివిధ పార్టీల నేతలు తెలంగాణకు న్యాయం జరిగే వరకూ పోరటం లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్,టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, ఎన్ పి వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వసంత, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ సిజె బెనహర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, ఐఎన్టీయుసి రాములు యాదవ్, జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు, నాయకులు చలువగాలి రాఘవేందర్, అజ్మత్ అలీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, అక్బర్, జహీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజరూప దర్శనమిచ్చిన అమ్మవారు

(మొదటిపేజీ తరువాయి)

నీటిని తీసుకొని ఊరేగింపుగా వచ్చి అమ్మవారి అభిషేకంలో పాల్గొంటున్నారు ఈ ఊరేగింపు కు ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చిన కళాకారులు వివిధ రూపాల్లో ఆకారాలు ధరించి మేళ్ల తాళాలతో పట్టణ పురవీరులతో పట్టణ మహిళా భక్తులు వేలాది సంఖ్యలో కళాశాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుంటున్నా దీంతో పట్టణంలో జాతర వాతావరణం నెలకొంది. తర్వాత అమ్మవారు తన నిజరూప దర్శనంతో భక్తులకు దర్శనం ఇస్తున్నారు.. సంవత్సరంలో ఒక్కసారి మాత్రమే వసంత పంచమి రోజు అమ్మవారు తన నిజరూపంతో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ పట్టణంలో మరియు చుట్టుపక్క గ్రామాల మహిళా భక్తులు నుండి కలశాలు నెత్తిపై ధరించి అమ్మవారి అభిషేకములో పాల్గొనేందుకు వేలాదిగా భక్తులు వస్తున్నారు.

**అమ్మవారి పూజలో పాల్గొన్న ప్రముఖులు :**

అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి నిజరూప దర్శనం సోమవారం రోజు భక్తులకు దర్శనం ఇవ్వడంతో ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఎమ్మెల్సీ చల్ల వెంకటరామిరెడ్డి, తెలంగాణ స్టేట్ ఎలక్షన్ కమిషనర్ శ్రీమతి రాణి రిటైర్డ్ ఐఏఎస్, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి ,జోగులాంబ గద్వాల జిల్లా జడ్జి కుశ ,మాజీ జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య, అమ్మవారి నిజరూప దర్శనం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పురేందర్ కుమార్ ,చైర్మన్ నాగేశ్వరరెడ్డి ,ధర్మకర్తలు విశ్వనాథరెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్ ,జి వెంకటేశ్వర్లు ,జి పులేందర్, ఏ వెంకటేశ్వర్లు ,జగన్మోహన్ నాయుడు ,జగదీశ్వర్ గౌడ్ ,జయరాముడు ,సరస్వతి ,నాగ శిరోమణి, ఉప ప్రధాన అర్చకులు అనోసియే సభ్యులు ఆనంద్ శర్మ ,ఆలయ అర్చకులు సిబ్బంది ఆలంపూర్ గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఎంపిటిసిల జాబితా ప్రకటన



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** నవాబుపేట్ మండల పరిధిలో 15 ఎంపీటీసీల తుది జాబితా సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీఓ భద్రూ నాయక్‌లు ప్రకటించారు.ఆ జాబితా 1.కొల్లూరు ,2. పోమాల, 3.కామారం, 4.చౌదూరు, 5.గురుకుంట, 6.నవాబుపేట్ ,7. కొండాపూర్, 8.యన్మన్ గండ్ల,9.కాకర్ల పహాడ్, 10.తీగలపల్లి, 11.కారుకొండ, 12.కూచూర్, 13.ఇప్పటూర్, 14.లోకిరేవు, 15.కిషన్ గూడలుగా ప్రకటించారు.

## బైపాస్ రోడ్డు పనులకు ప్రజలు సహకరించాలి : తహసీల్దార్ సునిత



**చారకొండ, మేజర్‌న్యూస్:** జడ్చర్ల- కోదాడ 167వ జాతీయ రహదారిలో భాగంగా చారకొండ మండల కేంద్రం నుంచి మర్రిపల్లి వరకు చేపడుతున్న బైపాస్ రోడ్డు నిర్మాణం పనులకు బాధితులు, ప్రజలు సహకరించాలని తహసీల్దార్ సునిత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. బైపాస్ రోడ్డు నిర్మాణంలో 29 ఇళ్లు, మండలంలోని మర్రిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రహరి గోడ పోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఇళ్లు కోల్పోతున్న బాధితులు అధికారులకు సహకరించాలని కోరారు. ఇళ్లు కోల్పోతున్న బాధితులు ప్రత్యామ్మయం చూసుకోవాలని అన్నారు. ఇప్పటికే ఇళ్లు కోల్పోతున్న 24 మంది బాధితులకు పరిహారం చెల్లించడం జరిగిందని మిగత 6 మందికి చెక్కులు మంజూరై రడిగా ఉన్నాయని తహసిల్దార్ సునీత తెలిపారు. మంగళవారం ఉదయం ఇళ్లను తొలగించడం జరుగుతందని పేర్కొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



**వంగూరు మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా సభ్యులు సోమవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బి కృష్ణ బి శివకుమార్ సి రమేష్ ఏ మల్లేష్ పరమేష్ బి సైదులు అధ్యక్షులుగా కొనింటి గణేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి రవీందర్ ఉపాధ్యక్షులుగా సాయిబాబు బి శ్రీశైలం ప్రధాన కార్యదర్శిగా నాయిని అశోక్ సహాయ కార్యదర్శిగా బి భరత్ కోశాధికారిగా బీ శ్రీశైలం శేషు ప్రచార కార్యదర్శిగా బి శివకుమార్ సి భూషణ్ ముఖ్య సలహాదారులుగా బి శివరాములు బి రామస్వామి కె బుచ్చి రాములు బి కోటయ్య బి పరమేష్ ఏ రమేష్ ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బిజెపి 52వ బూత్ కమిటీ ఎన్నిక



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో సోమవారం భారతీయ జనతా పార్టీ గ్రామ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు నరేష్ గౌడ్ హాజరయ్యారు, గ్రామ బూత్ అధ్యక్షునిగా రాచకొండ ఆనంద్, ప్రధాన కార్యదర్శి గా నాప శివసేన కురుమ, ఉపాధ్యక్షులుగా నాప బిక్షపతి, ఎముక రామకృష్ణ, కార్యదర్శులుగా నాప ఆంజనేయులు, మల్లేష్, శివ, నరేష్, అంజి, సోషల్ మీడియా ఇన్చార్జిగా కొప్పుల శివశంకర్ ను ఎన్నుకోవడం జరిగింది. గ్రామ, గ్రామాన బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని నరేష్ గౌడ్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షుడు నాగరాజు, పవణ్ ఉన్నారు.

# జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలి

### - ఆహార భద్రత నియమాల అమలులో అధికారుల పాత్ర కీలకం - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా , జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారంసమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ అమరేందర్, ఫుడ్ సేఫ్టీ అధికారి, డిఎంహెచ్ఓ, డిఇఓ డి డబ్ల్యు ఓ డి ఎస్ పి, సంబంధిత శాఖ, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆహార భద్రత, అవగాహనకు సంబంధించిన నియమ నిబంధనలను, ఆహార భద్రత చట్టాలు సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆహార ఉత్పత్తులపై పరీక్షలు నిర్వహించడం, అలాగే వ్యాపారాల్లో నాణ్యత నియమాలను అమలు చేయడం, ఆహార వ్యాపారాలు చేసే వ్యక్తులు ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలకు లోబడి ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఆహార తయారీ మరియు విక్రయ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, ఈ తనిఖీలు లో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత మరియు భద్రతను పరీక్షించాలని ఆహార వ్యాపారాలు చేసే వ్యక్తులు తప్పనిసరిగా లైసెన్సులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఆహార భద్రత ప్రమాణాలకు అనుగుణంగా లేని వ్యాపారాలకు లైసెన్సులు రద్దు చేయాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు ఆహార భద్రత గురించి ప్రజలకు మరియు ఆహార వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపినారు. కేజీబీవీలు, ప్రాథమిక, ఉన్నత ,గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందించే ఆహారం పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహార పదార్థాలతో తయారుచేసి విద్యార్థులకు అందించాలని తప్పనిసరిగా ఉపాధ్యాయులు భోజనం చేసి ఆహార నాణ్యతను పరీక్షించాలని, విద్యార్థుల యొక్క ఆరోగ్య విషయంపై నిరంతరం పాఠశాలలపై పర్యవేక్షణ జరగాలని డిఈఓకు వివరించారు. అంగన్వాడీలలో అందించే పౌష్టికాహారం గర్భిణులకు అందించే పాలు గుడ్లు తదితర ఆహార పదార్థాలు ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలకు లోబడి ఉండాలని , ఆహార వస్తువుల నాణ్యతను కాల పరిమితిని పరిశీలన చేసి విద్యార్థులకు బాలింతలకు గర్భిణీలకు అందించాలని డిడబ్ల్యుఓ అధికారికి సూచించారు. జిల్లాలో ఆహార వ్యాపారం చేస్తే ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఆహార భద్రత ప్రమాణాలను పాటిస్తున్నారో, లేదు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఫుడ్ సేఫ్టీ అధికారిని ఆదేశిస్తూ, కల్తీ ఆహారం ఎడల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించడానికి సరైన ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ లను ఏర్పాటు చేయాలని ఫుడ్ సేఫ్టీ అధికారి మరియు డీఎంహెచ్వో సమన్వయంతో, తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో మున్సిపల్ కార్పొరేషన్లలో విక్రయించే ఆహార పదార్థాలు సరైన ఆహార భద్రత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# భారత ప్రదాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

### - టాక్స్ రిలీఫ్ వల్ల వినియోగం, పొదుపు పెరుగుతాయి - జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్




**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ భవనం దగ్గర బిజెపి మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ , మండల అధ్యక్షులు నరేష్ నాయక్ మాట్లాడుతూ ..ఫిబ్రవరి 1న శాసనసభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేటాయింపులో భాగంగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ గారు పేద ప్రజల అభివృద్ధి కొరకు, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కొరకు ఆకాంక్షిస్తూ, నరేంద్ర మోది చొరవతో 2047 నాటికి వికసిత్ చెందిన భారత్ గా అభివృద్ధి చెందే లక్ష్యంతో నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం పని చేస్తుందని అందులో భాగంగానే 12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు వెసులుబాటు కల్పించడం జరిగిందని, అభివృద్ధి ధ్యేయమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఒకవైపు నరేంద్ర మోదీ పేద ప్రజలకు,భారతదేశంలో అభివృద్ధి చెందే విధంగా పనిచేస్తుంటే, బిజెపి ప్రభుత్వం మీద విమర్శలు చేయటం ఏమాత్రం కరెక్ట్ కాదని అన్నారు . ముఖ్యంగా ట్యాక్స్ రిలీఫ్ వల్ల వినియోగం, పొదుపు పెరుగుతాయి . మిడిల్ క్లాస్ ప్రజలకు మద్దతివ్వడమే నరేంద్ర మోడీ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు . నెలకు రూ. లక్ష సంపాదించే వాళ్లకు ట్యాక్స్ రిలీఫ్ దక్కుతుందని అన్నారు.ఆదాయపు పన్ను పరిమితి తగ్గించడం వల్ల వారి చేతుల్లో ఎక్కువ డబ్బులు ఉంటాయని, తద్వారా వినియోగం, పొదుపు, పెట్టుబడులు పెట్టుకోడానికి అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మండల యువమోర్చ అధ్యక్షులు అంజి, మండల నాయకులు ఎల్లయ్య, బోయిన్పల్లి భూత్ అధ్యక్షులు మల్లేష్, యాదయ్య, శ్రీను నాయక్,నవీన్,అరవింద్, సతీష్, శ్రీకాంత్,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# వైఆర్‌జికేర్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ : సూపర్వైజర్ రామకృష్ణ



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర సోమవారం వైఆర్‌జికేర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సూపర్వైజర్ రామకృష్ణ మాట్లాడుతూ వైఆర్‌జికేర్ లింక్ వర్కర్ స్కీమ్ ద్వారా మ్యాపింగ్ విధానంతో హెచ్ఐవి ప్రాంత గ్రామాలను గుర్తించి ఆ గ్రామాల్లోని క్లస్టర్ లింక్ వర్క్ ద్వారా హెచ్ఐవి ఎస్‌టిఐ వంటి వ్యాధులపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు సోమవారం నాడు తెలకపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి 200 మందికి హెచ్ఐవి టెస్టులు చేయడం జరిగిందని అన్నారు అదేవిధంగా హెచ్ఐవి అనేది ప్రమాదకరమైనది కాదని ఇది మూడు విధానాల ద్వారా సోకుతుందని లైంగిక సంబంధాల ద్వారా ఎక్కువగా హెచ్ఐవి వ్యాప్తి చెందుతుందని ఈ వ్యాధి సోకిన ఎవరు భయభ్రాంతులకు గురికావలసిన అవసరం లేదని ఐసీసీ సెంటర్ ల ద్వారా హెచ్ఐవి టెస్టులు చేయించుకుని పాజిటివ్ ఉన్న వ్యక్తులు ఏఆర్టి సెంటర్ ద్వారా మందులు పొంది ఈ వ్యాధిని తగ్గించుకోవచ్చని అన్నారు అదేవిధంగా లైంగిక సంబంధాలకు దూరంగా ఉండాలని సూచించారు వైఆర్‌జికేర్ ఆర్గనైజేషన్ ద్వారా ఎన్నో సేవలు అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల లింకు వర్కర్ భాస్కర్ వివిధ క్లస్టర్ల లింక్ వర్కర్లు శ్రీశైలం చంద్రకళ హేమలత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న వ్యాసరాజ మఠం పీఠాధిపతి



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని వ్యాసరాజ మఠం పీఠాధిపతులు విద్యా మనోహర తీర్థ శ్రీపాదుల వారు సోమవారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు అర్చకులు స్వామీజీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవాలయంలో స్వామీజీ పూజలు నిర్వహించారు. పీఠాధిపతులకు ఆలయ చైర్మన్ సన్మానించి తిమ్మప్ప స్వామి చిత్రపటాన్ని చరిత్ర పుస్తకం అందజేసి స్వామీజీ ఆశిస్సులు పొందారు.

## ఘనంగా వసంత పంచమి ఉత్సవాలు



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వసంత పంచమి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ పాఠశాలల్లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. వసంత పంచమి విశిష్టత గురించి తెలుగు పండితులు సి రేణుక, ప్రిన్సిపాల్ శివ ప్రసాద్ విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులందరూ అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పాఠశాలలో జ్ఞాన సరస్వతి దేవి ఆలయం



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కారుకొండ ఉన్నత పాఠశాలలో సోమవారం వసంత పంచమి పురస్కరించుకొని,ఆ పాఠశాలలో విద్యను అభ్యసించిన 1989-90 పదో తరగతి బ్యాచ్‌కి సంబంధించిన పూర్వ విద్యార్థులు సుమారుగా రూ.2లక్షల రూపాయల ఖర్చుతో పాఠశాల ఆవరణలో" శ్రీ జ్ఞాన సరస్వతి దేవి"ఆలయ నిర్మాణం చేసి విగ్రహ ప్రతిష్టాపన, ప్రాణప్రతిష్ట చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి,ఆలయ ఆవిష్కరణ గావించారు. ఈసందర్భంగా వారు(1989-90బ్యాచ్ పూర్వ విద్యార్థులు) మాట్లాడుతూ శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆశీర్వాద,కృపాకటాక్షాలతో కారుకొండ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు అబ్బి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 1989-90బ్యాచ్ పూర్వ విద్యార్థులు మల్లేపల్లి కృష్ణయ్య, గోవా శ్రీనివాస్, వెంకటేష్, శేఖర్, లింగం, సురేందర్, గోపాల్, హర్షవర్ధన్, సత్యనారాయణ,ఉషన్న, పాఠశాల జిహెచ్‌ఎం దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వసంత పంచమి



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న పారు పల్లి గ్రామపంచాయతీ లోని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో వసంత పంచమిని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి ప్రధానోపాధ్యాయురాలు సుహారా, విద్యా మందిర్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బ్రైట్ పాఠశాలలో వసంత పంచమి వేడుక



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్:** వసంత పంచమిని పురస్కరించుకుని సోమవారం బ్రైట్ గ్రామర్ పాఠశాలలో విద్యార్థులచే ఉపాధ్యాయులు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం జైన రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు భక్తి శ్రద్ధలతో చదివి ఉన్నత స్థానంలో నిలవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం జే.రాఘవేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఓం ప్రకాష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాడెమోని నర్సింహులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ ఒకరికి ఒకరు తినిపించుకొని,ఘనంగా నిర్వహించారు.తదనంతరం జడ్చర్ల పట్టణంలోని ప్రేమ్‌రంగా గార్డెన్‌లో జరిగే, జన్మదిన వేడుకలు రక్తదాన కార్యక్రమానికి, తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మాజీఎంపీపీ శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్,మాజీ ఏఎంసి చైర్మన్ పురుషోత్తం, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ చందర్ నాయక్,మాజీ మైసమ్మ చైర్మన్స్ కృష్ణయ్య, గోపాల్, మాజీ వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి,నవాబుపేట్ మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, మాజీ ముడా డైరెక్టర్ గందు చెన్నయ్య,రాంప్రసాద్,మాజీ కోఆప్షన్ సభ్యులు తాహేర్,లోకిరేవు సత్యం,కృష్ణయ్య గౌడ్, సంజీవరెడ్డి, రవి, యువత అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,యువత ఉపాధ్యక్షులు ప్రకాష్,ఫయాజ్,నర్సింలు వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అనివార్య కారణాలవల్ల పుట్టినరోజు వేడుకలకు రాలేకపోయారు. స్థానిక నాయకులు రాష్ట్ర జిసిసి చైర్మన్ కమల వాలియా నాయక్, ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్,రాజాపూర్ మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి,తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ మహేశ్వరి మహిపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్,పార్టీ ప్రెసిడెంట్ శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ జడ్చర్ల సోషల్ మీడియా విజయ్ కుమార్, యాదగిరి, నర్సంపల్లి తాండ పార్టీ ప్రెసిడెంట్ రాజారా%శీ% నాయక్, కుచ్చర్కల్ పానుగంటి నర్సింలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు మాజీ ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేసి లక్ష్మారెడ్డి అడుగుజాడలో నడవాలని,రాబోయే కాలం బిఆర్ఎస్ పార్టీ అని ప్రభాకర్ రెడ్డి తెలిపారు.



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** బి.ఆర్.యస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రం చౌరస్తాలో, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెవిని పాండు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ,కేక్ ఒకరికి ఒకరు తినిపించుకొని, ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బెవిని పాండు మాట్లాడుతూ ప్రతి ఏటా పుట్టిన రోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తం దానం చేయడం ప్రతి కార్యకర్తకి అలవాటు అయింది అన్నారు. బి.ఆర్.యస్ పార్టీ కార్యకర్తలు జడ్చర్ల పట్టణంలోని ప్రేమ్ రంగా గార్డెన్ లో జరిగే, జన్మదిన వేడుకలలో రక్తదాన కార్యక్రమానికి, బారిగా తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శశిరేఖా బాలు, మాజీ ఎంపీపీ సుదర్శన్ ,జిల్లా నాయకులు బాల్ రెడ్డి ,శ్రీనివాస్ గుప్తా ,జైపాల్ రెడ్డి ,గంజి శేఖర్ ,ఆచారి ,కమ్మరి నవీన్ చారి,బంగారు ,తిరుపతి నాయక్ ,వరుణ్ రాజ్ ,సుకుమార్ ,రవీంద్ర ,శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు , సర్పంచులు , వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలి : సీఐ నాగార్జున





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలని కల్వకుర్తి నాగార్జున తెలిపారు. ఈనెల 22, 23 తేదీలలో హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ ప్రధాన అథ్లెటిక్స్ సింథటిక్ స్టేడియంలో జరగబోయే 11వ తెలంగాణ స్టేట్ జూనియర్, యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ సోమవారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) మైదానంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్ నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున జెండా ఊపి ప్రారంభించారు, (అండర్-14,16,18,20 సం,,ల బాలురు, బాలికలు) త్రోస్, జంప్స్, 400 మీటర్ల విభాగాల్లో నిర్వహించిన ఈ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలకి జిల్లా నలుమూలల నుంచి దాదాపు 250 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటారు, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు 25 మంది క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు తెలిపారు, అనంతరం సీఐ నాగార్జున మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు, క్రీడల్లో మంచి నైపుణ్యం పొందిన విద్యార్థులకు ఉద్యోగాల్లో కూడా మంచి అవకాశాలు ఉంటాయని సీఐ నాగార్జున పేర్కొన్నారు, అథ్లెటిక్స్ ఎంపికల అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు స్థానిక తహసిల్దార్ ఎం డి ఇబ్రహీం తన చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను, పథకాలను అందజేశారు, అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోల పోగుల స్వాములు, జాయింట్ సెక్రటరీ పరశురామ్, అంజయ్య, అర్కాపల్లి ఆనంద్, కర్రె శ్రీనివాసులు, పోలె జంగయ్య, జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ ప్రసాద్, బాలయ్య, చంద్రశేఖర్, జగన్, పూర్ణ చంద్, శ్రీశైలం, రవికుమార్, జక్కా రాజేందర్, రాజు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ పోటీలలో జోగులాంబ జోన్ క్రీడాకారుల ప్రతిభ






**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** కరీంనగర్‌లో జరిగిన 3వ తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన మీట్ లో జోగులాంబ జోన్‌కు చెందిన క్రీడాకారులు 8-స్వర్ణం, 4-రజత, 12-కాంస్యంపతకాలు సాధించిన విజయాన్ని పురస్కరించుకుని సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కవాతు మైదానంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ జోన్-7 డీఐజీ ఎల్.ఏస్. చౌహన్ ముఖ్య అతిధి గా పాల్గొని క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల విజయాలు పోలీస్ శాఖలో స్ఫూర్తిని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని, క్రీడలు శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని, క్రీడా స్ఫూర్తి పోలీస్ అధికారుల మధ్య ఐక్యతను పెంపొందించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులు తమ కృషి పట్టుదలతో సాధించిన విజయాలు పోలీస్ శాఖకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమములో మహబూబ్‌నగర్ ఆదనపు ఎస్పీ రాములు, ఏ.ఆర్ అదనపూర్ ఎస్పీ సురేష్ కుమార్, నారాయనపేట్ ఏ.ఆర్. అదనపు ఎస్పీ రియాజ్ ఉల్ హక్, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, ఆర్.ఐ లు కృష్ణయ్య, నాగేశ్, రవి మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## ఘనంగా శివ స్వాముల మహా పడిపూజ : హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలోని టి రమేష్ శివ స్వామి ఇంటిదగ్గర సోమవారం శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమాన్ని స్వాములు ఘనంగా నిర్వహించారు. జ్యోతిర్లింగాల పడిమెట్లపై హారతి కర్పూరం వెలిగిస్తూ పూజా కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి భజన గీతాలు ఆలపించారు. హర హర మహాదేవ అంటూ శివనామస్మరణతో మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహా పడిపూజ కార్యక్రమంలో దేవరకద్ర శాసనసభ్యుడు జి మధుసూదన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రెటరీ. కొత్త అరవింద్ కుమార్ రెడ్డి. దేవరకద్ర మైనార్టీ సెల్ షఫీ అహ్మద్, మాజీ ఉపసర్పంచ్.శ్రీనివాస రెడ్డి. అడ్డాకల్ మండల యూత్ అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి. విలేజ్ ప్రసిడెంట్ పరశురాములు. ప్రేమ్ కుమార్. సీనియర్ నాయకులు రాములు ఎస్సీ సెల్ అధ్యక్షులు హనుమంతు. మోహన్, ఎల్లన్న, సామెల్ తదితరులు మహాపడి పూజలో పాల్గొన్నారు.

## ఉత్కంటగా విద్యార్థుల మాక్ అసెంబ్లీ..



**మహబూబ్ నగర్ టౌన్ మేజర్ న్యూస్:** మాటలు అమలు చేసే విధానంపై మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ్ కంప్యూటర్ సైన్స్ కళాశాలలో విద్యార్థుల చేత మాక్ అసెంబ్లీ మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులే స్పీకర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలుగా వ్యవహరించారు. ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యలు చర్చించారు. మన రాష్ట్రానికి ఏ అవసరాలు ఉన్నాయో అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎం.బీ.ఏ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ జాయిస్ మాట్లాడుతూ అసెంబ్లీ నిర్వహణ ద్వారా రాష్ట్రంలో ఉన్న సమస్యలు తెలుసుకోవడంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థ లో నాయకులు, ప్రజా ప్రతినిధులు పోషించే పాత్రను విద్యార్థులు తీసుకుంటారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు. యువ నాయకులు చల్మారెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** మలిదశ తెలంగాణ ఉద్యమకరుడు దేవరకద్ర మండల. టిఆర్ఎస్. యువనాయకులు. శల్మారెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా. మండల. యువకులు వారిని శాలువతో సన్మానించి ఘనంగా సత్కరించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు : కోస్గి ఎస్సై బాలరాజు

**కోస్గి మేజర్ న్యూస్** నారాయణపేట జిల్లాఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం కోస్గి పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ లు నిర్వహించడం జరిగింది పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై బాలరాజు మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా తో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు.మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని,దాంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోస్గి పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలని పట్టించుకోని ప్రత్యేక అధికారులు







**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలోని కుచ్చర్కల్ గ్రామంలో ప్రధాన రహదారి అంబేద్కర్ విగ్రహం ఎదురుగా మురుగు నీటితో నిండు కుండల మారాయి.గత సర్పంచ్ కాలంలో ఉన్నప్పుడు శుభ్రంగా ఉండేది అని గ్రామస్తులు అన్నారు.ప్రత్యేక అధికారులను ఎన్నిసార్లు తెలిపిన పట్టించుకోరు అని గ్రామస్తులు తెలిపారు, రహదారిపై ముళ్లకంచెను తొలగించగా పోవడం తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి, ఇప్పటికైనా పట్టించుకోవాలని గ్రామస్తులు అంటున్నారు.రాజాపూర్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి వెనుకల మురికి నీటితో నిండుకుండల మారింది.ప్రత్యేక అధికారి కి తెలిపిన ఫలితం లేకపోయింది.చెన్నవెల్లి గ్రామంలో రహదారి పక్కన మిషన్ భగీరథ నీటి పైపు పగిలి రోడ్డు పై పారుతుండడం ప్రత్యేక అధికారికి చెన్న వెల్లి గ్రామస్తులు ఎంత చెప్పినా పట్టించుకోరు అని వస్తువులు తెలిపారు.ఇప్పటికైనా ప్రత్యేక అధికారులు స్పందించగలరని ప్రజలు కోరుతున్నారు.

## మున్సిపాలిటీల్లో ఆస్తి. నీటి పన్ను వసూళ్ల కోసం సోమ. గురువారాల్లో రెవిన్యూ మేళాను నిర్వహించాలి : జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, ఇతర సమస్యల పరిష్కారానికి సోమ, గురువారాల్లో రెవెన్యూ మేళా నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, ఇతర సమస్యలకు పరిష్కారం పొందవచ్చని చెప్పారు. ఈ మేళా ద్వారా ప్రజలు ఎవరైనా రివిజన్ పిటిషన్స్ ఉంటే కూడా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. సోమ గురువారాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మున్సిపాలిటీ కార్యాలయాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇందుకోసం మున్సిపల్ కమిషనర్లు సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రాపర్టీ పేరు మార్పు గాని, మ్యూటేషన్ సేవలు గాని, ఇంటి నంబర్ కేటాయింపు లేదా మార్పు వంటి మొదలైన సేవలు పొందవచ్చని విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు



**మదనాపురం మేజర్‌న్యూస్:** మదనపురం మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికిపాలాభిషేకం చేస్తున్న మదనాపురం మండలం బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలకు వార్షిక బడ్జెట్ కేటాయింపులకు హర్షిస్తూ ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు వంగూరు రామకృష్ణారెడ్డి మరియు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్లి రాజశేఖర్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మన దేశ ఆర్థిక వ్యవస్థ ప్రతి రంగంలో కూడా అభివృద్ధి వైపు దూసుకుపోవడానికి శాఖ పరంగా వివిధ రంగాలకు బడ్జెట్ కేటాయించడం చాలా హర్షనీయం అని కొనియాడారు. జవాన్ జై కిసాన్ అని నినాదాలు ఇస్తూ ఒకరికొకరు స్వీట్లు పంచుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో దుప్పల్లి కృష్ణ యాదవ్, హరీష్, అమర్నాథ్, హెూటల్ శ్రీను, తిరుమలయ్య పల్లి శ్రీనివాసులు, కురుమన్న, అగ్రహారం రాము, భాస్కర్, నెలివిడి భీమన్న, కురువ విష్ణు, కురువ శ్రీను, వెంకటేశు ఆనందు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదాసి/మాదారి కురుమలకు ఎస్సీ కుల ధ్రువీకరణ ఇవ్వొద్దు

### - డిప్యూటీ తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన బిఎస్పీ నేతలు



**మల్దకల్ మేజర్ న్యూస్:** మాదాసి మాదారి కురుమలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవద్దని బహుజన్ సమాజ్ పార్టీ మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి రామ్ పోగు నరేష్ కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం మల్దకల్ మండల తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీరాణికి వినతి పత్రాన్ని సమర్పించారు. మండలంలో కొంతమంది మాదాసి మాదారి కురుమలు అక్రమంగా ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆమెకు విన్నవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మాదాసి మాదారి కురువలు లేరని ఆయన అన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన కురుమలు ఎస్సీ కులద్రవీకరణ పొందడానికి అర్హులు కారని అన్నారు. తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ అధికారులు సైతం మాదాసి మా దారి కురుమలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవద్దని సూచించారు.ఆయన వెంట వెంకటన్న, మద్దిలేటి, తిమ్మప్ప మరియు ఇతరులు ఉన్నారు.

## మదర్స్ ల్యాప్ హై స్కూల్ లో సైన్స్ ఫెయిర్ వేడుకలు ముఖ్య అతిథిగా హాజరై సైన్స్ ప్రయోగాలను వీక్షించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ లో సైన్స్ ఫెయిర్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు, మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సైన్స్ ప్రయోగాలను వీక్షించారు, విద్యార్థుల ప్రయోగాలను దగ్గరుండి పరిశీలించి,పరీక్షించి విద్యార్థులను అభినందించారు అనంతరం విద్యార్థుల నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులో రక్త, బి.పి పరీక్షలు చేయించుకొని విద్యార్థులను అభినందించారు, అనంతరం చిన్నారెడ్డి మాట్లాడుతూ స్కూల్లో నిర్వహించే ఇలాంటి సైన్స్ ఫెయిర్ లు విద్యార్థులకు సైన్స్ పై ఆసక్తిని పెంచేందుకు మరియు విద్యార్థులను భావి భారత సైంటిస్టులుగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో గాను ఉపయోగపడతాయని, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో ప్రపంచ దేశాలతో మన దేశం పోటీపడుతుందని , అందరూ బాగా చదువుకుని దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని అన్నారు,స్కూల్ లో మొత్తంగా 380 కి పైగా ప్రయోగాలు నిర్వహించడం ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్దుల్ ముబిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నవాబుపేటలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి,కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ దుష్యంతి రెడ్డిల ఆదేశానుసారం మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయం దగ్గర రూ.10లక్షలతో (3లక్షలతో అండర్ డ్రైనేజ్,7లక్షలతో సిసి రోడ్డు)పనులు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు.ఈసందర్భంగా నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి,మాజీ అధికార ప్రతినిధి దుష్యంతి రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తిరుపతయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివకుమార్, యువజన అధ్యక్షులు నీలకంఠం, దేవని ఆనంద్, బంక ఆంజనేయులు, చీర్ల సత్యం, ఎరుకల రాము,కొల్లి సర్పంలు, కమ్మరి కేశవులు, బంక వెంకటయ్య,ముష్టి శ్రీను,పుట్టి తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట పట్టణంలోని కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత భోజనం పంపిణీ చేసిన డాక్టర్ అనురాధ.



**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** సిబి ఎం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో ప్రభుత్వ బాలురు మరియు బాలికల జూనియర్ కళాశాలలో సి బి ఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ ఆధ్వర్యంలో వేసవి సందర్భంగా వార్షిక సంవత్సరంలో విద్యార్థులు, విద్యార్థినిలకు, పరీక్షలు దృష్టిలో పెట్టుకొని సిబిఎం ట్రస్టు ఆధ్వర్యంలో పేద విద్యార్థిని, విద్యార్థులకు, ఉచిత అన్నదాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి డాక్టర్ అనురాధ మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో మంచి జ్ఞానం సాధించి అత్యధిక మార్కులతో ప్రభుత్వ కళాశాలకు విద్యార్థులు మంచి పేరు నిలబెట్టి ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ కు బయలు దేరిన కబడ్డీ జట్టు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనేందుకు నారాయణపేట జిల్లా కబడ్డీ జట్టు సోమవారం బయలు దేరింది. జిల్లా కబడి జట్టు ఈనెల 4 నుండి 7 వరకు జరిగే 71వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పురుషుల సీనియర్ కబడ్డీ జట్టు ఆదిలాబాద్ లో పోటీ పడుతున్నట్లు నిర్వాణ కార్యదర్శి వెంకటప్ప తెలిపారు పురుషుల జట్టుకు కబడ్డీ కిట్లను మాజీ మరికల్ యువకమండలి ప్రెసిడెంట్ సురేష్ అందజేశారు మరికల్ మండల కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు భీమ్ రెడ్డి మహేందర్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## అబాకస్ టైటిల్ ను గెలుచుకున్న సన్ షైన్ స్కూల్ విద్యార్థి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** విశ్వం ఎ డు టెక్-ఇండియా- వారి ఆధ్వర్యంలో, కూకట్ పల్లి లోని పిఎన్ఎం హైస్కూల్ నందు రాష్ట్ర స్థాయి అబాకస్ మరియు వేదిక మ్యాథ్స్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో స్థానిక నారాయణపేట సన్ షైన్ స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు. సీనియర్ లెవెల్ 2 విభాగంలో స్టార్ అబాకస్ టైటిల్ను ఆరవ తరగతి చదువుతున్న డి. అభిలాష్ గెలుచుకున్నాడు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అభిలాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాధన అబాకస్ టీచర్స్ అనూజ కుమారి సాయి శిరీష తదితరులు పాల్గొన్నారు.

## జీపీలేఔట్ ప్లాట్లు రిజిస్ట్రేషన్లు చేయాలని వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిపి లే అవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయాలని మహబూబ్నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జేపీసీ ప్రతినిధులు సోమవారం జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేపీసీ చైర్మన్ ఎండి అహ్మద్ అలీ, కో చైర్మన్ హైదర్, కన్వీనర్లు ఎల్.రమేష్ , ప్రవీణ్ కుమార్, అనుపటి రామస్వామి మాట్లాడుతూ గతంలో కొంతమంది బాధితులు జిపి లేఔట్ లో ఉన్న ప్లాట్ లను రిజిస్ట్రేషన్ విషయంలో కోర్టుకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అవే పాట్లను కొన్న వ్యక్తులకు మళ్లీ రిజిస్ట్రేషన్ చేయాలని కోరితే అధికారులు రిజిస్ట్రేషన్ చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. క్రిస్టియన్ పల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 88, 483 లో ప్రొహిబిషన్ లిస్టులో ఉన్న ప్లాట్ ల రిజిస్ట్రేషన్ గురించి ఆర్డిఓ లెటర్ పంపించినప్పటికీ రిజిస్ట్రేషన్ చేయకపోవడం బాధాకరమన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ప్రాపర్టీ అబ్ స్టాక్ కాపీ లేనందున కుటుంబ సభ్యులకు పార్టీష న్ డీడ్ మరియు రిజిస్ట్రేషన్ చేయడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది గ్రామపంచాయతీ కార్యదర్శులు హౌస్ ఓనర్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడం వల్ల వారసత్వ రిజిస్ట్రేషన్లు చేయడం లేదని, పాత ప్లాట్ల వెంచర్ నుండి జిపిఏ చేసుకున్న ప్లాట్లను సైతం ఇప్పుడున్న సబ్ రిజిస్ట్రార్లు రిజిస్ట్రేషన్లు చేయలేదని తెలిపారు. కోర్టు కేసు క్లియర్ అయి ఏడాది గడిచిన ప్లాట్లను కూడా రిజిస్ట్రేషన్లు చేయకపోవడం దారుణమని చెప్పారు. రిజిస్ట్రేషన్లు చేయకపోవడం వల్ల వెంచర్ ఓనర్లు, ప్లాట్లు కొన్న పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి రిజిస్ట్రేషన్లు చేయాలని కోరారు. రిజిస్ట్రేషన్ కార్యాల అధికారులను కలిసి వినతిపత్రం ఇచ్చిన వారిలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జేపీసీ ప్రతినిధులు చందు యాదవ్, వెంకటేశగౌడ్, కృష్ణయ్య ,రియాజుద్దీన్ దుర్గచారి, శంకర్, పలు రియల్ స్టేట్ సంస్థల యజమానులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి.

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ..**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 7న నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మార్పీఎస్ మాదిగ ఉద్యోగుల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం నుండి పాలమూరు చౌరస్తా వరకు డప్పులతో ర్యాలీ నిర్వహించారు, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించనున్న లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు, కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి చంద్రకాంత్ రెడ్డి, బిజెపి నాయకులు బాబి దేవ్, నరేద్ర శేఖర్ రెడ్డి, బీసీ సబ్ ప్లాన్ తాలూకా అధ్యక్షులు రాజేందర్, గోపాల్, మద్దతు మద్దతు తెలిపారు, అనంతరం మబ్బు సాయన్న మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న తమ ఆకాంక్షను చాటుదామని తెలిపారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో ని నిర్వహించనున్న లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమంతో కుట్రలని ఛేదిస్తామని హెచ్చరించారు. ఉద్యమిస్తున్న మందకృష్ణకు మనమంతా అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ ప్రజాస్వామిక ఆకాంక్ష కార్యరూపంలోకి వచ్చేంతవరకు మిత్రమించవద్దన్నారు. లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల కార్యక్రమానికి ప్రతి గ్రామంలో ఉండే మాదిగ కుటుంబం నుండి ఇంటికి ఒకరు చొప్పున డప్పులతో రావాలని మందకృష్ణ పిలుపుమేరకు ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వీరస్వామి మాదిగ, ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు ఇంజమూరి భాస్కర్, పరశురాములు మాదిగ, ముప్పిడి కృష్ణ, రామరాజు, చిన్న, శేఖర్, డొక్కా లింగం, దున్న సురేష్, కిషోర్, దున్న భాస్కర్, రామస్వామి, తదితరులు ఉన్నారు.

## మిర్చి రైతులను ఆదుకోవాలి.. : సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి కృష్ణాజి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మిర్చి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి కృష్ణాజి కోరారు సోమవారం మండల పరిధిలోని వసంతపూర్ గ్రామంలో మిర్చి రైతుల పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చి రేట్లు తగ్గడంతో మిర్చి పంట పండించిన రైతులు నష్టపోకుండా రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. వసంతపూర్ గ్రామంలో శ్రీశైలం, గురు భగవాన్ రెడ్డి వారి పొలాల దగ్గరకు వెళ్లి పంటను పరిశీలించి అడిగి తెలుసుకున్నారు రైతు ఎకరాకు రెండు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన చేతికి వచ్చిన పంట మాత్రం ఎకరాకు మూడు క్వింటాళ్లు కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం వర్షాలు అధికంగా పడటంతో పంటకు త్రిప్స్ అనే పురుగు ఆశించి పొలాలు వర్షాలు ఎక్కువై నీరు పట్టి పంట చనిపోవడం జరిగింది. కనీస మిర్చి ధర 25 వేల రూపాయలు ఉండాలని అలాగైతేనే రైతుకు పెట్టుబడి వస్తుంది గత సంవత్సరం 2023, 24 లో 26 వేల నుంచి 18 వేల వరకు మిర్చి రేట్లు ఉన్న రైతుకు పెట్టుబడి మాత్రం వచ్చింది. ఈ సంవత్సరం తొమ్మిది వేల రూపాయలకు కూడా లేదు9000 రూపాయలు కూడా లేదు ఎకరాకు 5 క్వింటాళ్ల పంట వస్తుంది ఈ జిల్లాల్లో అచ్చంపేట కల్వకుర్తి కొల్లాపూర్ నాగర్ కర్నూల్, ప్రాంతాల్లో దాదాపుగా 25 వేల నుంచి 30 వేల ఎకరాల వరకు పంట వేసినారు ప్రతి మిర్చి రైతు పరిస్థితి ఇదే. కనీసం ధర 25 వేల రూపాయలు కల్పిస్తేనే రైతుకు గిట్టుబాటు అవుతుంది అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు పి కృష్ణాజి కోరారు. ఈ కార్యక్రమంలో రైతు గురు భగవాన్ రెడ్డి, శ్రీశైలం ఎల్లమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ చికెన్ కంపెనీ జలదోపిడీని అడ్డుకోండి

**- కానాయపల్లి శంకరసముద్రం నుంచి ఎదేచ్ఛగా జలదోపిడి..**

**- జలదోపిడీతో తీవ్రంగా నష్టపోతున్న కుడికాలువ ఆయకట్టు రైతాంగం..**

**- పరిశ్రమను మూసివేసి, సహకరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి...**

**- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్...**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కొత్తకోట మండలం కానాయపల్లి శంకరసముద్రం రిజర్వాయర్ నుంచి అక్రమంగా జలదోపిడీ చేస్తున్న స్నేహ చికెన్ పరిశ్రమపై చర్యలు తీసుకుని, కుడి కాలువ ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం కొత్తకోటలో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులను విస్మరించి అడ్డాకుల స్నేహ కోళ్ల పరిశ్రమ దొంగతనంగా నీళ్లు తీసుకెళ్తుందని, దీంతో కుడి కాలువ ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే జోక్యం చేసుకుని జలదోపిడీని అడ్డుకోవాలని ఎమ్మెల్యేని కోరారు. కుడి కాలువ ఆయకట్టు పరిధిలోని కొత్తకోట పెద్దమందడి అడ్డాకుల కొంకుంట్ల మండలాల చెందిన 18 గ్రామాలలోని 8 వేల ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని, ఆయకట్టుకు నీరు అందించడం కోసం మోటార్లతో నీళ్లు ఎత్తిపోస్తున్న కూడా ఒకే పంట పండించుకుంటున్నారని, ఈ పంట పండించుకోవడానికి రైతులు ప్రతి రోజు శివరాత్రి జాగరణ చేయక తప్పడం లేదన్నారు.రైతులకు కష్టాలు తప్పాలంటే గ్రావెల్ ద్వారా కుడికాలువకు సాగునీరు అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే స్నేహ కంపెనీ అక్రమాలపై విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకుని, రైతులను ఆదుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు వజగౌని వెంకటన్న గౌడ్, భీమన్న నాయుడు, అంజన్న యాదవ్, బత్తుల జితేందర్ గౌడ్, గుర్రం రాఘవేందర్, దేవర శివ, మ్యాదరి రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువలు సిసి రోడ్లు నిర్మించాలని ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం బలరాం రెడ్డి కాలనీకి మురికి కాలువలు సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని ఆ కాలనీ ప్రజలు జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో కలెక్టర్ ఆదర్శం సురభి కి వినతిపత్రాన్ని అందజేశారు దాదాపు 20 సంవత్సరాల నుండి మురికి కాలువలు సీసీ రోడ్లు కు నోచుకోలేదని అధికారులు స్పందించి సిసి రోడ్లు మురికి కాలు ఏర్పాటు చేయాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం.



**శ్రీరంగాపురం :** మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన శాంతయ్య మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీరంగాపూర్ మండల మేఘారెడ్డి యువసేన సభ్యులు శ్రీ హరి రాజు తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకురాగా మేఘా రెడ్డి తక్షణమే స్పందించి మేఘారెడ్డి యువసేన సభ్యులను ఆదేశించగా మృతుడి కుటుంబంకు సోమవారం రోజు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మరియు సయ్యద్ వాహిద్దిన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు మరియు కాంగ్రెస్ నాయకులు బి కురుమయ్య చేతుల మీదుగా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు,శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, మరియు మండల కాంగ్రెస్ మండల నాయకులు సయ్యద్ వాయిద్దీన్, మరియు కాంగ్రెస్ నాయకులు బి కురుమయ్య, కె ఆంజనేయులు, బి రమేష్, బి రాజేందర్ ప్రసాద్ ,బి వెంకటేష్, బోయ రాఘవేంద్ర,కె రవి, జల్లాపురం కృష్ణయ్య,బి పుల్లయ్య, పి రాములు, జల్లాపురం రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశత్తు వాగు నీటి గుంతలో పడి వ్యక్తి మృతి.



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన నామలి రాములు 37 .ప్రమాదవశత్తు మాగనూరు పెద్దవాగు నీటి గు%శీ%తులో పడి మృతి చెందినట్లు మాగనూరు ఎస్సై అశోక్ బాబు సోమవారం తెలిపారు. కుటుంబ సభ్యుల పోలీసుల వివరాల ప్రకారము నామలి రాములు లకు 16 సంవత్సరాల క్రితం వర్కూరు గ్రామానికి చెందిన వసంతతో పెళ్లి జరిగినది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు. భర్త నామలి రాములు మద్యం సేవిస్తూ ఉండేవాడు అన్నారు. ప్రమాదవశత్తు వాగు గు%శీ%తులో పడి మృతి చెంది ఉంటాడు అన్నారు. భార్య నామలి వసంత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి నట్లు పోలీసులు తెలిపారు.

## మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల చెల్లించాలని 5 న సిఎం క్యాంప్ కార్యాలయం ను ముట్టడిని విజయవంతం చేయండి



**ధన్వాడ మేజర్ న్యూస్:** గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన నేటికీ బిల్లులు రాకపోవడంతో ఆ యొక్క బిల్లు లు వెంటనే విడుదల చేయాలని పెండింగ్ బిల్లుల బాధితుడు అంజయ్య డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని తెలంగాణ సర్పంచ్ ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య పిలుపు మేరకు పెండింగ్ లో ఉన్న మాజీ సర్పంచ్ లు అందరు సిఎం కార్యాలయం ముట్టడికి తరలిరావాలని అంజయ్య కోరారు. బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచ్ లు డిమాండ్ చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. బిల్లులు రావలసిన మాజీ సర్పంచులు తరలి రావాలని అంజయ్య కోరారు.

# మిడ్జిల్ మండలంలో వేల గొంతులు - లక్ష డప్పుల వాల్ పోస్టర్ల విడుదల



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** ఈ నెల 7న హైదరాబాద్ లో జరగబోయే వేల గొంతులు-లక్ష డప్పుల భారీ సాంస్కృతిక ప్రదర్శన వాల్ పోస్టర్ల విడుదల ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగాళ్ల సురేష్ మాదిగ అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టభద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ నేత్రుత్వంలో ఈనెల 07న ఎల్బీ స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం సోమవారం మిడ్జిల్ మండల కేంద్రంలో వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి టైగర్ జంగయ్య మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ మాదిగ,ఎంఈఎఫ్ నాయకులు గడ్డల విజయ్ మాదిగ,జిల్లా కార్యదర్శి శివ మాదిగ,అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బుచ్చయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బాలయ్య,మావిల్లా వెంకటయ్య,దేవయ్య,గణేష్ మాదిగ,డప్పు సంఘ అధ్యక్షులు కొమ్ము వంశీ, రవీంద్ర, రవి,మల్లేష్ దానయ్య, కృష్ణయ్య, యాదయ్య ,శ్రీకాంత్, నరేష్.

# 5న దేశవ్యాప్త నిరసన : కార్మిక రైతు ప్రజాసంఘాల ప్రతినిధులు



**పాలమూరు మేజర్ న్యూస్:** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,కర్షక,వ్యవసాయ కూలీల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రేపు ఫిబ్రవరి 5న జాతీయ కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నేతృత్వంలో దేశవ్యాప్త నిరసన చేపట్టనున్నట్టు ఆల్ ట్రేడ్ యూనియన్ల నేతలు పిలుపునిచ్చారు. సోమవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ,టియుసిఐ, సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సన్నహాక సమావేశంలో ఆయా సంఘాల నాయకులు నల్లవెల్లి కురుమూర్తి పి.సురేష్, సాంబశివుడు, రాజు, వెంకటేష్, అల్వాల్ రెడ్డి మాట్లాడారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ పెట్టుబడిదారులకు మేలు చేసిందని విమర్శించారు. కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, ప్రజలకు బడ్జెట్లో అన్యాయం చేశారని ఆరోపించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు చంద్రకాంత్,బాబు మియా, రాజు, అల్వాల్ రెడ్డి, ఆంజనేయులు, రాజు, వ్యవసాయ కార్మిక సంఘం నేతలు భగవంతు, భాస్కర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన ముచ్చుమారి కాశమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సాయం కింద 5000 రూపాయలు పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని మాజీ సర్పంచ్ లోకా రెడ్డి ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్యశీల రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో గంధం వంశీకృష్ణ అంకుర్ నరసింహ ముచ్చు మారి వెంకటయ్య ముచ్చు మారి బురాన్ జోగు బుడ్డయ్య చుక్కరాజు కాటమోని శ్రీను ముచ్చుమారి చిన్న వెంకటయ్య తదితరులున్నారు.

## వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని న్యూ చాణిక్య టాలెంట్ స్కూల్ లో వసంత పంచమి పురస్కరించుకొని,40మంది చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించినట్లు పాఠశాల యాజమాన్యం సునీల్ పాటిల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సందీప్ పాటిల్,పాఠశాల ఉపాధ్యాయ బృందం,చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శివలింగానికి నాగపడిగా వితరణ





**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలో ని బలీదు పల్లిలో సోమవారము గ్రామానికి చెందిన స్వర్గీయ కొమ్ముల కృష్ణయ్య కుమారుడు రాజేష్ సాగర్ స్థానిక శివ రామాంజనేయ స్వామి దేవాలయంలోని శివలింగానికి నాగ పడిగను వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా దేవాలయంలో కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తారకేష్ స్వామి రాజేష్ సాగర్ కుటుంబ సభ్యులను సన్మానించి ఆశీస్సులు అందజేశారు.

### ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్న్యూస్:** రాజాపూర్ మండలంలో సింగమ్మగూడ గ్రామపంచాయతీలోని దంజ్య తాండకు చెందిన కేతావత్ బాల్యానాయక్ కూతురు గంగోత్రి వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రంజిత్ నాయక్,కాట్రావత్ వాల్యా నాయక్, విస్లావత రఘునాయక్, తిరుపతి నాయక్,జీవన్ నాయక్, మూడవత్ లింబ్య నాయక్,తాండా వాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులకు కోటి రూపాయలు మంజూరు.

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో మిడ్జిల్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులకు కోటి రూపాయలు మంజూరు అయ్యాయి. ఈ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి.ఈ సందర్భంగా మిడ్జిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆడకూతురు వివాహానికి ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలో సింగమ్మగూడ గ్రామ ప ం చా య ్ ం తీ లో ని దంజ్యతాండకు చెందిన కేతావత్ బాల్యానాయక్ కూతురు గంగోత్రి వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రంజిత్ నాయక్,కాట్రావత్ వాల్యా నాయక్,విస్లావత రఘునాయక్,తిరుపతి నాయక్,జీవన్ నాయక్,మూడవత్ లింబ్య నాయక్,తండావాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ఇబ్రహీం నగర్ గ్రామానికి చెందిన భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కాశీ మన్న నూతన గృహప్రవేశానికి మాజీ ఎమ్మెల్యే ఎస్ .రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. అంతకుముందు ఇబ్రహీం నగర్ భీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే కు ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా మండలంలో ఉన్న మల్కాపూర్ గ్రామంలో మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహారెడ్డి తండ్రి కొద్ది రోజుల క్రితం స్వర్గీయులైనరు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ ఎమ్మెల్యే సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, సయ్యద్ జలలోద్దీన్(శేమీం), శ్రీనివాస్ రెడ్డి, మడుగు నరసింహులు, ఆంజనేయులు, నగేష్ ,రమేష్, రవి గౌడు ,రవి, రఘు గౌడ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
## కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 32 ఫిర్యాదులు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 32 ఫిర్యాదులు వచ్చినట్లు ?కలెక్టర్ ?తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులపై సత్వర చర్యలు తీసుకోవాలి
## నేటిప్రజావాణికి 40 దరఖాస్తులు
## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, వారి సమస్యలను పరిశీలించి, పరిష్కార మార్గాలను వేగవంతం చేయాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయంతో కలిసి ప్రజావాణికి ప్రజల నుంచి వచ్చిన 40 దరఖాస్తులు, వినతులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ%ౌా%. ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, వారి సమస్యలను పరిశీలించి, పరిష్కార మార్గాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలు తీరుతాయని ఎంతో నమ్మకంతో దూర ప్రాంతాల నుంచి వస్తారని దీనిని దృష్టిలో పెట్టుకొని సంబంధిత శాఖల జిల్లా అధికారులు వీలైనంత వరకు సమస్యలకు సంబంధించిన పరిష్కారాలు అప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు తమ లాగిన్ లో పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### భాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలి ..
### అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
### ఎస్పి ప్రజావాణికి 11 వినతులు...



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన 11 మంది భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు.జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 11 ఫిర్యాదులు అందగా వాటిలో 01,భూ ఫిర్యాదులు, 09, పరస్పర గొడవలు, 01, భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయి.

# వనపర్తి జిల్లా బీ జె పీ అధ్యక్షులుగా డి. నారాయణ...
## - వనపర్తి నియోజకవర్గం లో బిజెపికి అభివృద్ధికి కృషి చేస్తా నని వెల్లడి...





**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** బిజెపి వనపర్తి జిల్లా పార్టీ అధ్యక్షునిగా 2024 జనవరిలో పదవి బాధ్యతలు స్వీకరించి రాష్ట్ర పార్టీ నిర్దేశించిన లక్ష్యం మేరకు రాష్ట్రంలోని 10 నియోజకవర్గాలలో వనపర్తి అసెంబ్లీని ఒకటిగా నిలిపి బూత్ కమిటీ మండల జిల్లా కౌన్సిల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులను బూత్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి నాయకుల సమన్వయంతో ఏకాభిప్రాయంతో ఎంపిక చేసి చేసిన సందర్భంగా రాష్ట్ర పార్టీ డి.నారాయణ పార్టీ పట్ల నిబద్ధతను గుర్తించి రెండవ పర్యాయం జిల్లా అధ్యక్షునిగా కొనసాగించడానికి అవకాశం కల్పించింది.జిల్లా అధ్యక్షుడిగా రెండవ పర్యాయం అవకాశం కల్పించిన డి.నారాయణ భారతీయ జనతా పట్టణ కార్యదర్శి పట్టణ ఉపాధ్యక్షులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్లమ్ కన్వీనర్ వనపర్తి పట్టణ అధ్యక్షులు మరియు జిల్లాల పున్నవిభజన అనంతరం వనపర్తి జిల్లాకు రెండుసార్లు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఒక సంవత్సరం జిల్లా అధ్యక్షుడిగా పని చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీలో పార్టీ ఇచ్చిన బాధ్యతలకు నిరంతరం శ్రమిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి కి వ్యతిరేకంగా వాల్మీకి ఉద్యమానికి నాయకత్వం వహించడం జరిగింది. అదేవిధంగా వసంత రేఖ అనే పుస్తకంతో కమ్యూనిస్టు సంఘాలు శ్రీరాముని అవమానించే విధంగా చేసిన ప్రయత్నానికి ఎదురొడ్డి జైలు శిక్ష అనుభవించడం జరిగింది 2021 సమయంలో జాతీయ రాష్ట్ర పార్టీ సూచన మేరకు అనేక సేవా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా రెండవ పర్యాయం జిల్లా అధ్యక్షులు ఎన్నికైన డి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ నాపై నమ్మకం ఉంచిన గురుతర బాధ్యత కు న్యాయం చేస్తానని వనపర్తి జిల్లాలో కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీని నిలుపుతానని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించు కొని సోమవారం జిల్లా న్యాయ సేవ సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈసదస్సు లో స్థానిక ఆసుపత్రి సూపర్డెంట్ కేజేసీ మోహన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా గౌరవ ప్రథమశ్రేణి న్యాయమూర్తు లు ఉమర్ కేంద్ర ప్రభుత్వసహాయ న్యాయ వాది రఘువీర్ యాదవ్ జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ చీఫ్ లక్ష్మీపతి గౌడ్ డిప్యూటీ సూపర్నెంట్ ఆదిత్యగౌడ్ నర్సింగ్ సూపర్డెంట్ డి ఎల్ ఎస్ ఏ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది తోపాటు ఆసుపత్రిలోని రోగులు వారి అటెండెంట్ లు పాల్గొన్నారు. ఇట్టి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన ఉమర్ మాట్లాడుతూ క్యాన్సర్ అనేది పది రకాలుగా వస్తే ఒకటి మాత్రమేవంశపారంప ర్యంగా వస్తుందని మిగతా తొమ్మిది కూడా ఇతనేతర మన అలవాట్లు జీవనశైలి ద్వారా వస్తుందని చాలా చక్కగా వివరించారు. వీటిని మన ఇంటిలో లభించే నిత్య జీవితంలో వాడుకునే చిన్న చిన్న వంటింటి వస్తువుల ద్వారానే పరిష్కరించుకోవా లని, పరిష్కరించుకోవచ్చని, వచ్చిన తర్వాత బాధపడే కన్నా రాకుండా ఉండడానికి ప్రయత్నిస్తే మంచిదని దానికకొరకు జంక్ ఫుడ్ లాంటి వాటికి దూరంగా ఉండటమే మాత్రమే కాకుండా యోగా తదితర అలవాట్లను నిత్యజీవితం లో ఏర్పాటు చేసుకోవాలని ఆసుపత్రి సూపర్నెంట్ డా కేజేసీ మోహన్ గారు వివరించగా, డిప్యూటీ సుపరిండెంట్ ఆదిత్య గౌడ్ మాట్లాడుతూ భయం పోతే, రోగాలు వాటి అంతటికి అవే పోతాయని, ముందు వచ్చింది అనే భయము రోగులు పోగొట్టుకోవాలని ధైర్యంగా దాన్ని ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుకోవాల ని అప్పుడే శరీరంలో రోగ నిరోధకశక్తి అనేది నిలబడు తుందని వివరించారు. మొదటగా మాట్లాడిన కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా మనమందరం కూడా రోగాలు వచ్చిన తర్వాత సరైన చికిత్స కోసం సరైన డాక్టర్ల దగ్గర చికిత్స పొందాలని మరి ముఖ్యంగా ప్రభుత్వ దావకానాలను పరిష్కార కేంద్రాలుగా మనం మార్చుకోవాలని ప్రైవేట్ ఆస్పత్రుల పాలిటబడి జేబులు గుల్లలుగా చేర్చు కోలేదు మార్చుకోరాదని వివరించారు. ప్రివెన్షన్ ఇస్ బెటర్ దెన్ క్యూర్ అన్న నానుడి మాదిరిగా రోగాలు వచ్చిన తర్వాత కన్నా రాకుండా చూసుకోవడమే చాలా మిన్న అనే సందేశాన్ని ఇచ్చారు.

# రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ కు వినతి
## - ఉలిగుండం, అన్నాసాగర్, నర్సపూర్ గ్రామ ప్రజలు



దామరగిద్ద మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉలిగుండం ,అన్నాసాగర్ నర్సపూర్, గ్రామస్తులు రోడ్డు సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. మూడు గ్రామాలను కలుపుకొని దాదాపు పది కిలో మీటర్ల దూరంలో యానగుంది హైవే వరకు వేసిన రోడ్డు పూర్తిగా దెబ్బతిని నేడు బిటి ఆనవాలు లేకుండా పొయిందని కనీసం ఒక్క మీటరు కూడా బీటీ రోడ్ కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు పరిస్థితి బాగా లేక ఎంతో మంది ప్రమాదాలకు గురౌతున్నారు. వాహనాలు దెబ్బ తింటు మొరాయిస్తున్నాయి. విద్యార్థులకు,వృద్ధులకు ,వికలాంగులకు ప్రయాణం చాలా ఇబ్బంది ఏర్పడుతుంది. అత్యవసర సమయంలో మా గ్రామాలకు అంబులెన్స్ రావాలంటే మామూలు సమయంకన్న పదింతల సమయం ఎక్కువ పడుతుందని,నాలుగు గ్రామాలను కలుపుకొని పోయే ఈ రోడ్ లో నిత్యం నాలుగు సార్లు బస్సు ప్రయాణిస్తుంది. ప్రజలకు అన్ని విధాలుగా అనుకూలమైన ఒకే ఒక్క ప్రధానమైన రోడ్డు, కాబట్టి తక్షణమే ఇట్టి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వెంటనే బడ్జెట్ విడుదల చేసి ఏడు సంవత్సరాలుగా మరమ్మత్తు కోసం ఎదురుచూపులు చూస్తున్న మా గ్రామ ప్రజలు ఎదుర్కుంటున్న ప్రధాన సమస్యపై తక్షణమే చర్యలు జరుపాలని కలెక్టర్ ను కోరారు. ఇట్టి కార్యక్రమంలో కిషన్ రావు, సాయి రెడ్డి, తిరుపతి, దామోదర్ రెడ్డి, మోహన్ రాజ్ , మల్లేష్, కొండప్ప, వెంకటయ్య , మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం



**మక్తల్ మేజర్ న్యూస్ :** జాతీయ మహిళ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మక్తల్ పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి.గోపాలం,కోశాధికారి సిద్ధి లింగయ్య ఆధ్వర్యంలో మక్తల్ ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న డాక్టర్ నవీన,డాక్టర్ నాసర్ లను శాలువలతో ఘనంగా సన్మానించి అభినందించి మహిళా వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెన్షనర్స్ సంఘ అధ్యక్షుడు బి.గోపాలం మాట్లాడుతూ... భారతదేశంలో మహిళా వైద్యుల పాత్ర చాలా అమోఘమైనదని ప్రశంసించారు. ప్రభుత్వ మహిళా వైద్యులు భగవంతుడితో సమానమని, తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని ఆయన తెలిపారు. 1849 ఫిబ్రవరి 3న మొట్టమొదటిసారిగా భారత దేశంలో వైద్య పట్టా పొందిన ప్రథమ మహిళ డాక్టర్ ఎలిజిబెత్ బాక్ వెల్ పుట్టినరోజును జాతీయ మహిళా వైద్యుల దినోత్సవాన్ని భారత ప్రభుత్వం జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, ముఖ్యంగా జాతీయ మహిళా వైద్యులు తమ వృత్తినే దైవంగా భావించి పేద ప్రజలకు నిస్వార్థంగా సేవలందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. మహిళా వైద్యులు అంకిత భావంతో ప్రభుత్వాసుపత్రులలో నిస్వార్థంగా రోగులకు సేవలు అందిస్తూ వాళ్ల ప్రాణాలు కాపాడుతూ సమాజంలో భగవంతుని మాదిరిగా నిలిచిపోవడం అనేది జరుగుతూ ఉంది. ఈనాడు భారతదేశంలో ముఖ్యంగా మహిళా వైద్యులను అందరూ గౌరవించి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బి .గోపాలం తెలిపారు. భారతదేశంలో ఈనాడు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంతో జీవిస్తున్నారంటే ప్రభుత్వ మహిళ వైద్యులని చెప్పక తప్పదు భారతదేశ ప్రజలందరూ ఈ జాతీయ మహిళా వైద్యుల దినోత్సవ నాడు మహిళా డాక్టర్స్ అందరిని కూడా మనము గౌరవించాల్సినటువంటి అవసరము ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. మక్తల్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో మక్తల్ ప్రభుత్వ హాస్పిటల్లో పని చేస్తున్న డాక్టర్ నవీన, డాక్టర్ నాసర్ను బి. గోపాలం మనస్ఫూర్తిగా వారిని గౌరవిస్తూ ప్రోత్సహిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించి వారికి వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘ కోశాధికారి సిద్ధి లింగయ్య, ప్రభుత్వ మెడికల్ సిబ్బంది యాదగిరి, రఘు, సుధాకర్ శ్రీనివాసులు, సిద్ధి లింగయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## బిజీ బిజీగా గడిపిన మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట నియోజక వర్గంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే,బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి దంపతులు వివిధ శుభ కార్యాల్లో బిజీ బిజీగా గడిపారు.ధన్వాడ మండలం గున్ముక్ల గ్రామములో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తిమ్మరాజు నూతన గృహ ప్రవేశం పూజా కార్యక్రమంలో అలాగే కోయిల్ కొండ మండలంలో ఇబ్రహీంనగర్ గ్రామములోని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కాశిమన్న నూతన గృహ ప్రవేశం పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. వారికిశుభాకాంక్షలు తెలి పారు.అనంతరం కోయిల్ కొండ మండలం మల్కాపూర్ గ్రామములో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నరసింహా రెడ్డి తండ్రి కొద్ది రోజుల క్రితం స్వరస్తులైన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంబడి ఆయా మండలాల బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 18 ఫిర్యాదులు జిల్లాకలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 18 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెంషాలం, ఆర్. డి. ఓ. రాంచందర్, ఎ. ఓ. జయసుధ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేతా



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం పరిధిలోని గోపనపల్లి గ్రామంలో సోమవారం నాడు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గాను సీఎం రిలీవ్ ఫాండ్ చెక్కు 60 వేల చెక్కు తో పాటుగా. అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తికి 9500. చెక్కులను దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ రేకుల శ్రీనివాసులకు గ్రామానికి చెందిన బాలమ్మకు సీఎం రిలీవ్ చెక్ పంపిన అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల పార్టీ అధ్యక్షులు అంజిల్ రెడ్డి.కోన రాజశేఖర్ గోపనపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు .ఎస్ సురేందర్ రెడ్డి.కోట శ్రీకాంత్ రెడ్డి.మాజీ సర్పంచ్.పక్కీరన్న.కుమ్మరి రాంబాబు.తదితరులు పాల్గొన్నారు.

## దళితబందు నిధులను విడుదల చేయాలని వినతి



**దారకొండ: మేజర్ న్యూస్ :** దళితబంధు పథకంలో భాగంగా ఫైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన చారకొండ మండలానికి రెండో విడత దళితబందు నిధులు వెంటనే విడుదల చేయాలని సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఏవో చంద్రశేఖర్ కు దళితబంధు మండల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పంజుగుల శంకర్, వంకుశ్వరం రమేష్, బండపల్లి నాగర్జున, రాకేష్, గిరి, గణేష్, మల్లేష్, యాదగిరి తదితరులు ఉన్నారు.

## నులిపురుగుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరికీ ఆల్బెండజోల్ మాత్రలు తినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని, ఫిబ్రవరి 10న అటెండెన్స్ సమయంలోనే విద్యార్థులకు ఈ మాత్రలు తినిపించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు సూచించారు. అవసరమైన మాత్రలు అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు అందించే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 10న ఏదైనా కారణం చేత మాత్రలు వేసుకోకుండా మిగిలిపోతే అలాంటి వారిని ఫిబ్రవరి 11 నుంచి 17 వరకు గుర్తించి మాత్రలు తినిపించాల్సి ఉంటుందన్నారు. 1 నుంచి 2 ఏళ్ల వయస్సు లోపు చిన్నారులకు ఆల్బెండజోల్ సగం మాత్ర, 2-3 సంవత్సరం పిల్లలకు 400 %ఎస్త్ర% ఒక మాత్ర చూర్ణం చేసి అంగన్వాడీ కేంద్రాల్లో తినిపించాలన్నారు. 4 నుండి 19 ఏళ్లు వయస్సు గల వారికి పాఠశాలలు, కళాశాలలో, హాస్టల్ , గురుకుల, కే.జి.బి.వి ల్లో ఒక మాత్ర 400 %ఎస్త్ర% మందును దగ్గరుండి తినిపించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో అంగన్వాడీ టీచర్లు, పాఠశాల, కళాశాల స్థాయిలో సంబంధిత ఉపాధ్యాయులు, విద్యార్థులందరికీ మాత్రలు తినిపించే విధంగా బాధ్యతలు తీసుకొని కార్యక్రమం విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు చిన్న పిల్లలు మట్టిలో ఆడడం, ఆ తర్వాత నేరుగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు తయారవుతాయని వివరించారు. ఈ పురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత, అనిమియా ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల పిల్లలు భుజించిన ఆహారం ఒంటికి పట్టకపోవడం, సరైన ఎదుగుదల ఉండకపోవడం, తరచూ అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జడ్పీ సీఈఓ యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సాయినాథ్ రెడ్డి, పరిమళ, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబాత్రయ క్షేత్రంలో ఘనంగా సామూహిక అక్షర అభ్యాస కార్యక్రమం....

**- నుదిటిపై నాలుకపై మంత్రోపదేశం చేసిన ఆదిత్య పరా శ్రీ స్వామి....**

**- శాఖాహారులుగా మారండి కుటుంబాలలో వెలుగులు నింపండి......**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** బాల్యం నుండి చిన్నారులకు చదువుతోపాటు సంస్కారం అందించాలని అప్పుడే హిందుత్వం నిలబడుతుందని అంబ త్రాయ క్షేత్రం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామీజీ అన్నారు. ఉట్కూరు మండలంలోని బిజ్వార్ గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అంబత్రాయ క్షేత్రంలో సోమవారం వసంత పంచమి పురస్కరించుకొని క్షేత్రం వ్యవస్థాపకులు ఆదిత్య పరాశ్రీ స్వామీజీ ఆధ్వర్యంలో సరస్వతి దేవి హెూమం, ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులు గణపతి ,సరస్వతి మాత సంకల్పం చేసుకుని చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించారు, ఈ సందర్భంగా ఆదిత్య పరా శ్రీ స్వామీజీ మాట్లాడుతూ బాల్యం నుంచి చిన్నారులకు చదువుతోపాటు సంస్కారం అందించాలని అప్పుడే హిందుత్వం నిలబడుతుందని అన్నారు, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశాన్ని ధర్మాన్ని కాపాడాలని కోరారు, మద్యం మాంసాహారం శాశ్వతంగా వదిలిన వారికి స్వామీజీ నుదుటిపై నాలుకపై సరస్వతి మాత మంత్రోపదేశం చేశారు, మద్యం వీడి మాంసం తినడం మానివేసి శాఖాహారులుగా జీవించి కుటుంబాలలో వెలుగులు నింపాలని కోరారు భక్తులకు అక్షరాభ్యాసానికి సంబంధించిన పూజ సామాగ్రి ఉచితంగా అందించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఉదయం అల్పాహారం మధ్యాహ్నం అన్న ప్రసాదం ఘనంగా ఏర్పాట్లు చేశారు, ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## విద్యార్థులకు విద్యా హక్కును దూరం చేస్తున్న రెవెన్యూ అధికారులు




**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని మద్దెలబండ గ్రామానికి చెందిన మాదాసి కురువ/మాదారి కురువలం మమ్ములను సాధారణంగా ప్రజలు కురువలు అని పిలుస్తారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం మాదాసి కురువ కులం చెందిన తల్లిదండ్రులు, స్కూలు విద్యార్థులతో కలిసి ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము మాదాసి కురువ/మాదారి కురువలం మమ్ములను ప్రజలు కురువలు అన్ని పిలుస్తారు. ఈ కారణం చేత రెవెన్యూ అధికారులు మా కులం కురువ తప్పుడుగా కుల పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం మా కులమే కానటువంటి కురుబ, కురుమ అనే సర్టిఫికెట్లు ఇచ్చి మళ్లీ మాకు అన్యాయం చేయడం జరిగింది. ఈ విషయంపై మేము మాదాసి కురువాలమని మాకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వమని తహసిల్దార్ జుబేర్ మొహిద్దిన్ కు వినపత్రం అందజేయడం జరిగింది. మేము మాదాసి కురువలం 2024 కులగణనలో కురువగా పిలవబడే వారందరు కూడా మాదాసి కురువ వాళ్ళం అని రాపిచ్చుకున్నారని చెప్పిన, వినిపించుకోకుండా తప్పుగా పంచనామా రాయడానికి అధికారులు సిద్ధపడినారు. మాకు కులం సర్టిఫికెట్ లేకపోవడం వలన మా పిల్లలను గురుకుల అప్లికేషన్ చేయలేకపోతున్నారన్నారు. దయచేసి పంచులు చెప్పిన విధంగా పంచనామ రాసి మా కులము మాదాసి కురువ/ మదారి కురువ అన్ని గుర్తించే ఎస్సీ కుల పత్రాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు, మండల రెవెన్యూ అధికారులకు కోరారు.

## నైతిక ,ఆధ్యాత్మిక, సామాజిక విలువలను అందించడమే విద్యా వ్యవస్థ ప్రధాన లక్ష్యం కావాలి

## - పాఠశాల అధ్యక్షులు డాక్టర్ డి మదన్ మోహన్ రెడ్డి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పేరపళ్ళ గ్రామంలో సోమవారం శ్రీ సరస్వతీ శిశుమందిర్ సంస్కార కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా యజ్ఞంతో పాటు సామూహిక అక్షరాభ్యాసకార్యక్రమం జరిగింది. వసంత పంచమి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల అధ్యక్షులు డాక్టర్ .డి. మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈనాడు సమాజంలో జరుగుతున్న సంఘటనలుకుటుంబ భావన, సోదరి,సోదరభావనలు , ఆధ్యాత్మిక విలువలు లోపించడమే ప్రధాన కారణంగా కనిపిస్తోందని, అలాంటి సామాజిక, నైతిక భావనలు నేటి విద్యార్థులకు అందించాల్సిన అవసరం విద్యావ్యవస్థ మీద ఉన్నదని ఆ భావనలు సమాజానికి అందచేస్తున్న విద్యాపీఠం , శిశు మందిరాల కృషి నిజంగా అభినందనీయమని అన్నారు. విద్య అనేది విలువలతో కూడినదిగా ఉండాలని,విజ్ఞానంతో పాటు మన సంస్కృతి ,సాంప్రదాయలను కూడా చిన్నారులకు అందించే విద్యావ్యవస్థ మనకు కావాలని అన్నారుతల్లి,దండ్రులు ,గురువులు దైవాన్ని ఆరాధించని వ్యక్తి సమాజానికి కూడా సేవ అందిచడని అలాంటి విద్య నిరార్థకమని అన్నారు. అందుకు ఉన్నత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పని చేస్తున్న శిశుమందిరాల కృషిని ప్రతి ఒక్కరు అభినందించడంతో పాటు ప్రోత్సహించడం ఎంతో అవసరం అని వారు తెలియచేసారు.

## హైబ్రిడ్ సైకిల్ తయారు చేసిన నల్లమల్ల విద్యార్థి గగన్ చంద్రను అభినందించిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గగన్ చంద్ర అనే విద్యార్థి త్రీ ఇన్ వన్ సైకిల్‌ను తయారు చేశాడు.సాధారణ సైకిల్ కు సౌర విద్యుత్ పలకలు బ్యాటరీ విద్యుత్ సర్దుబాటుకు వైఫై మోటర్ సెల్ ఫోన్ డిస్ప్లే, జిపిఎస్ అమర్చాడు.ఇది సౌర విద్యుత్ తో ఎలాంటి ఖర్చు లేకుండా ఒక్కసారిగా 30 కిలోమీటర్లు ప్రయాణిస్తుందని విద్యార్థి తెలియజేయడంతో గమనించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విద్యార్థి చంద్రన్న అభినందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లమల్ల విద్యార్థుల్లో వారిలోని సామర్థ్యాలను వెలికితీయడానికి తమ వంతు కృషి చేయడం జరుగుతుంధని నల్లమల మారుమూల ప్రాంతం నుండి మరిన్ని ఆవిష్కరణలో చేయడంలో నల్లమల విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తాం మని ప్రభుత్వ ప్రోత్సాహం కూడా ఉంటుంది అని తెలియజేశారు. విద్యార్థికి ఉపాధ్యాయులు, తన తండ్రి,సహకారంతో మోటార్ సైకిల్ తయారు చేయడం జరిగిందని దానిలో మరిన్ని ప్రయోగాలు చేయడానికి తమ వంతుగా ఆర్థిక సహాయం సహాయ సహకారాలు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు అమరచింతలో ఉచిత కంటి వైద్య శిబిరం



**అమరచింత, మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో మంగళవారం ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు దేశాయి ప్రకాష్‌రెడ్డి సేవాసమితి అధ్యక్షుడు సయ్యద్ కలాం పాషా తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మస్తీపూర్, నందిమల్ల, ఆర్ ఆర్ సెంటర్, కిష్టం పల్లి, చంద్రఘడ్, ధర్మపూర్ గ్రామాలలో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలాం పాషా మాట్లాడుతూ మహబూబ్నగర్ కందూర్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి లయన్స్ క్లబ్ సంబంధించిన వైద్యులు పాల్గొనుచున్నారని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి శుక్లాల బాధలతో బాధ పడుతున్న రోగులందరూ ఈవైద్య శిబిరాన్ని వినియోగించు కోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో కంటి శుక్లాలతో బాధపడుతున్న రోగులకు కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి రోగులను తీసుకువెళ్లి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేసి పంపుతారని ఆయన తెలిపారు. మండల పరిధిలోని ప్రజలందరూ ఈ వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటన్న, శివుడు, కురుమన్న, శ్రీనివాస్ రెడ్డి, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

### - రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ నర్సింగరావు



**మల్దకల్ మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై 14వ విడత సామాజిక తనిఖీలో భాగంగా సోమవారం మల్దకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ గా జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు పాల్గొని, గ్రామీణ మండలంలో గత రెండేళ్లలో జరిగిన వివిధ రకాల అభివృద్ధి పనులపై రికార్డులు పరిశీలించి, మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో 2023 -24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పనులు వాటి బిల్లుల వివరాలు తదితర అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులతో గ్రామంరూపురేఖలు మారాలి, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనిఅభివృద్ధి పనులను వేగవంతం చేయాలి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులను కొనసాగించాలని అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష సోమవారం నిర్వహించారు జిల్లా కలెక్టర్, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దార్, ఇంజనీర్లతో కలిసి అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను కొనసాగించాలని, పనుల నాణ్యతను కాపాడాలని అధికారులను ఆదేశించారు. కొండ రెడ్డిపల్లి గ్రామాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడానికి అధికారులు చర్యలు చేపట్టాలని, రోడ్లు, నీటిపారుదల, విద్యుత్, ఆరోగ్యం, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సోలార్ విద్యుదీకరణ, మిషన్ భగీరథ పనులు వంటి విభాగాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో వాహన రాకపోకలు సులభతరం చేయడానికి, ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించేందుకు 21 కోట్ల రూపాయలతో నాలుగు వరుసల రహదారి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. రహదారుల వెంట సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, 18 కోట్ల రూపాయలతో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థను, సీసీ రోడ్ల పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో 420 కుటుంబాలకు సోలార్ విద్యుత్ పానెల్ ఏర్పాట్లు పూర్తయ్యాయని, సోలార్ విద్యుత్ అవసరం మేరకు ఉపయోగించుకుని మిగులు విద్యుత్తును అమ్ముకోవడం ద్వారా గ్రామస్తులకు అదనపు ఆదాయం చేకూరనున్నట్లు వివరించారు. నూతనంగా నిర్మించిన పాలశీతలీకరణ కేంద్రంలోనికి సంబంధిత సామాగ్రిని త్వరితగతిన తరలించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జివి రమేష్, పంచాయతీరాజ్ మిషన్ భగీరథ ఆర్ అండ్ బి ఎలక్ట్రిసిటీ సోలార్ విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన గట్టు తిమ్మప్ప బ్రహ్మోత్సవాలు

### - స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు





**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్వార్ గ్రామ శివారులో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి(గట్టు తిమ్మప్ప ) బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల తొలి రోజు గ్రామం నుంచి గట్టు తిమ్మప్ప దేవాలయం వరకు భక్తులు భారీ సంఖ్యలో ఊరేగింపుతో పల్లకీ సేవ నిర్వహించారు. దాండియా కార్యక్రమాలు భజనలు కోలాటాలు ఆడుతూ ఆలయం దగ్గరకు చేరుకొని కొండపైన ఉన్న గట్టు తిమ్మప్ప స్వామికి ఎమ్మెల్యే డా"వాకిటి శ్రీహరి దంపతులు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి,అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు గోవింద నామ స్మరణలతో గట్టు తిమ్మప్ప కొండ మార్మోగింది, నేడు రథోత్సవం కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వైష్ణవం సురేందర్, ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరరావు, సంతోష రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ, వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి ఇందిరా రాములు, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, గంజి గోవిందప్ప, వడ్ల సత్యనారాయణ, డాక్టర్ ఆశప్ప, బొంబాయి శంకరప్ప, వడ్ల బాలరాజు, మల్లేపల్లి సత్యప్ప, కమ్మరి బ్రహ్మయ్య, బుడబోయి కిష్టప్ప బాట విశ్వనాథ్ పృట సౌరప్ప కురువ వెంకటరమణ ఎర్రం కోళ్ల లక్ష్మయ్య ఎర్ర తాయప్ప కర్నే చిన్నయ్య హరికేరి సౌరప్ప గణపురం వెంకటప్ప గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఫీల్డ్ అసిస్టెంట్ కర్ని శ్రీనివాసులు బుడబోయి బాలు వీ నర్సింలు గుడిసె రాజు భక్తులు పాల్గొన్నారు.

## పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ఇంటి జాగా ఇవ్వాలని నేడు నిరసన -సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్

**పాలమూరు మేజర్ న్యూస్:** పేదలకు ఇంటి జాగాలు, డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేయాలని తమ పార్టీ ఆధ్వర్యంలో నేడు నిరసన చేపటనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ పట్టణంలో వేలాదిమంది నిరుపేదలకు ఇల్లు, ఇంటి జాగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రకటనలో తెలిపారు.523 సర్వే నంబర్ లో ప్లాట్లు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని ప్రకటనలో డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) నేడు మహబూబ్ నగర్ అర్బన్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం బాల్ నరసింహ హాజరు కానున్నారని తెలిపారు. పట్టణ పేదలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా లీగల్ సెల్ అధికారిని సివిల్ జడ్జి రజిని



**గోపాలపేట మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీగల్ సెల్ అధికారిని సివిల్ జడ్జి రజిని తెలిపారు సోమవారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా అన్ని రకాల క్యాన్సర్ పరీక్షల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు వయసుతో నిమిత్తం లేకుండా చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరికీ క్యాన్సర్ వ్యాధులు వస్తున్నాయి కాబట్టి ప్రతి ఒక్కరూ లక్షణాలు కనిపిస్తే పరీక్షలు చేయించుకోవాలని జడ్జి సూచించారు జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని రకాల క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఝాన్సీ డాక్టర్ మంజుల డాక్టర్ కృష్ణకుమారి డాక్టర్ చాంద్ పాషా సిహెచ్ఓ సిద్ధ గౌడ్ %ఎశ్రీష్ట్రజూ% వైద్యాధికారులు వనపర్తి క్యాన్సర్ నిర్ధారణ సిబ్బంది ఆశా కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్, రాజాపూర్

**గద్వాల జిల్లా :**
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ

**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్

**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

**నాగర్‌కర్నూల్ జిల్లా :**
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

**8008622757**